

ప్రతిరోజు

తెలుగు దినపత్రిక

PRGI No: TNBIL/25/A0852

PRATI ROJU

www.pratiroju.in

8608296990



సంపుటి 02 సంచిక 187 | 02.11.2026 | పేజీలు: 6



ఎన్నాళ్లో వేచిన 'వర్షం'..!



హైదరాబాద్ :

ఎల్‌నినో ప్రభావంతో వేడిమికి అల్లాడుతున్నవేళ.. శుక్రవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షాలు వాతావరణాన్ని చల్లబరిచాయి. ప్రధానంగా హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. దాదాపు వెంపర్ల రోజులుగా వర్షాల్లేక.. ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఇలాంటి తరుణంలో వర్షాలు పడటంతో కొంత ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని కీసరలో 11.1 సెం.మీ. వర్షం కురిసింది. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండలో 8.9 సెం.మీ. చొప్పున, బీబీ నగర్‌లో 8.3, బహదూర్‌పుర, జూపార్క్ ప్రాంతాల్లో 8.2 చొప్పున, యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఎల్లంకిలో 7.4, మాదాపూర్, శేరిలింగంపల్లిలో 7.3 చొప్పున, నల్గొండ జిల్లా చిట్యాల మండలంలో 6.9, యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లిలో 6.8, హైదరాబాద్ జిల్లా షేక్‌పేటలో 6.6 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయింది. నేటి నుంచి పలు జిల్లాల్లో వానలు..! ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అర్బబ్ తుపాను వెళ్లి పోయినప్పటికీ దానికి సంబంధించిన ఆవశేషంతో ఏర్పడిన అల్పపీడన ప్రాంతం ఛత్తీస్‌గఢ్ నుంచి తూర్పు మధ్యప్రదేశ్ వరకు కొనసాగుతోంది. దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనంరాబోయే రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే అవకాశాలున్నాయి. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శని, ఆది, సోమ, మంగళ వారాల్లో (నవంబరు 3 వరకు) ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణశాఖ తెలిపింది.





మియాపూర్ భూముల కుంభకోణంలో కేసీఆర్, ఆయన అనుచరుల పాత్ర

హైదరాబాద్ :

మియాపూర్ భూముల వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్, ఆయన అనుచరుల పాత్ర ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా కబ్జాలకు గురైన ప్రభుత్వ, అటవీ భూములను తిరిగి పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. న్యాయపోరాటాలు, హైడ్రా చర్యల ద్వారా వేల కోట్ల రూపాయల విలువైన భూములను కాపాడినట్లు తెలిపారు. ఐఎంజీ భారత్‌కు కేటాయించిన 850 ఎకరాల భూములను న్యాయపోరాటం ద్వారా తిరిగి ప్రభుత్వ పరిరక్షణలోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు.హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ కలాన్‌లోని సర్వే నంబర్ 201లో ఉన్న 140 ఎకరాల అటవీ భూములను కూడా న్యాయస్థానం ద్వారా కాపాడినట్లు వివరించారు. కొండాపూర్ సర్వే నంబర్ 51లో కబ్జాకు గురైన రూ.3,600 కోట్ల విలువైన 36 ఎకరాలను హైడ్రా ద్వారా పరిరక్షించినట్లు తెలిపారు. మంచిరేవుల సర్వే నంబర్ 393లోని రూ.10 వేల కోట్ల విలువైన 143 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామని, అందులో 50 ఎకరాలను యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు కేటాయించినట్లు వెల్లడించారు. కాపాడిన భూముల ద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

మిగతా 2లో



మియాపూర్ 550 ఎకరాల భూములను అమ్మి బినామీలకు లబ్ధి చేకూర్చేందుకు సీఎం రేవంత్ ప్రయత్నం

ఖమ్మం :

హైదరాబాద్‌లోని మియాపూర్‌లో ఉన్న 550 ఎకరాలవిలువైనప్రభుత్వభూములనువిక్రయించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బినామీలకు లబ్ధి చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. ప్రజలకు చెందాల్సినవిలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వం వాటిని అమ్మేందుకు తొందరపడటం అన్యాయమని విమర్శించారు. శనివారం ఖమ్మంలో ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, తక్కెళ్లపల్లి రవీందర్‌రావులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

మిగతా 2లో

IAF చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎయిర్ చీఫ్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

హైదరాబాద్ :

భారత వైమానిక దళ (IAF) చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ బాధ్యతలు స్వీకరించారు. ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ నేడు పదవీ విరమణ చేయగా.. దీక్షిత్ బాధ్యతలు చేపట్టారు. దాదాపు 20 రకాల యుద్ధ విమానాలను నడిపిన అనుభవం ఉన్న అశుతోష్ దీక్షిత్.. 2028 డిసెంబర్ 31 వరకు ఈ బాధ్యతల్లో కొనసాగనున్నారు. వ్యూహాత్మక ప్రణాళికల్లో పేరొందిన ఆయన ఆపరేషన్ సిందూర్ (Operation Sindoor) సమయంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. 1966 డిసెంబర్ 9న జన్మించిన ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ (Ashutosh Dixit).. 1986 డిసెంబర్ 6న వాయుసేనలో చేరారు. నాలుగు దశాబ్దాల కాలంలో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. మిరాజ్-2000, కిరణ్, మిగ్, జాగ్వార్, తేజస్ వంటి యుద్ధ విమానాల్లో 3,500 గంటలకు పైగా విమానయానం చేసిన అనుభవం ఉంది. ఆపరేషన్ సఫేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్, ఆపరేషన్ సిందూర్ వంటి అనేక కీలక ఆపరేషన్‌లలో పనిచేశారు.





దేశాభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరు.. వారి కుట్రలను భగ్నం చేయాలి: ప్రధాని మోదీ

ఏక్తానగర్ :

దేశంలో సాయుధ నక్సలిజాన్ని అంతం చేశామని, అయితే ఇప్పుడు 'దిమాగీ నక్సల్స్' పేరుతో కొందరు దేశంలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో శనివారం నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రతిపక్షాల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొన్ని శక్తులు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు.

మిగతా 2లో

భారత్‌కు నాలుగు నావిగేషన్ ఉపగ్రహాలు



హైదరాబాద్ : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో కీలక విజయాన్నిసాధించింది. జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-03 నావిగేషన్‌ఉపగ్రహాన్నివిజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టడంతో భారత్‌కు ప్రస్తుతంనాలుగునావిగేషన్‌ఉపగ్రహాలు అందుబాటులోకి వచ్చాయని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. ఈ ప్రయోగంతో భారత్ స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్' (NavIC) కనీస కార్యాచరణ సామర్థ్యాన్ని తిరిగి సాధించిందనితెలిపారు.పీఎన్‌టీఆరణ, నావిగేషన్, సమయ సేవలు (PNT) అందించడానికి కనీసం నాలుగు ఉపగ్రహాలు అవసరమని వివరించారు. నిరంతరాయంగా, మరింతకచ్చితమైన సేవలు అందించేందుకు మొత్తం ఏడు ఉపగ్రహాల వ్యవస్థ అవసరమని పేర్కొన్నారు. మరో రెండు ఉపగ్రహాలు ప్రయోగానికి సిద్ధమవుతున్నాయని, ఇంకొక ఉపగ్రహానికి అనుమతుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ప్రస్తుతఆర్థికసంవత్సరంలోమరో ఐదు అంతరిక్ష ప్రయోగాలు చేపట్టాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుందని నారాయణన్ వెల్లడించారు. వీటిలో మానవ రహిత గగన్‌యాన్ జీ-1 ప్రయోగంతో పాటు రెండుపీఎస్‌ఎల్వీ, రెండుఎస్‌ఎస్‌ఎల్వీ ప్రయోగాలు ఉంటాయని వివరించారు. గగన్‌యాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 8,000కు పైగా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే ముందు మూడు మానవ రహిత ప్రయోగాలను విజయవంతంగా పూర్తి చేయాల్సి ఉంటుందని చెప్పారు. వ్యోమగాముల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రయోగంలో ఇస్రో శాస్త్రవేత్తలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు అందించిన సహకారాన్నిఆయన అభినందించారు.

